తన ఆలోచనల్లో తనుంది పద్మజ. చైత ం లేకుండా హాస్పిటల్ పడక మీద వున్నాడు శ్రీనివాస్. మ్మజ కళ్ళలో నీళ్ళు ధారగా కారిపోతున్నాయి.

"ఎంత మంచివాడు శ్రీను. అమ్మ అం ంటే తనను సముదాయించాలనే అంటూంది అను నేది గానీ, నిజంగా ఎంత మంచివాడు. తనకేం లో చేశాడు? ఎంత అనురాగాన్ని పంచి పెడతాడు. యి ఆరు సంవత్సరాలైనా ఇంకా తనను కొత్త పెళ్ళి ూతురులా గానే మురిపిస్తుంటాడు.

'భగవాన్ ఎట్లయినా ఆయనను కా డు స్వామీ బృహదీశ్వరా. నువ్వంటే ఎంత భక్తి ఆయ కు. నువ్వు భోళాశంకరుడివి. పైగా బృహదీశ్వరుడివి. త పెద్దవాడివి మరి నీ మనసు కూడా అంత పెద్దగ ే వుండాలి కదా స్వామీ, శ్రీనును ఎట్లయినా కాపాడు, ళ్ళీ నీ దర్శనానికి వస్తాం' అంటూ మొక్కుకుంది.

'డాక్టర్లు, నర్సులు అందరూ వస్తున్నారు, చూస్తున్నారు. కానీ ఏమీ చెప్పటంలేదు. తెలివి వస్తే వచ్చి చెప్పండి అం న్నారంతే. అది నిద్రా, లేక స్పృహ లేదా, ఏమిటో తనకే తెలియడం లేదు. ఆక్సిడెంటయి హాస్పిటల్లో వున్నాడ తెలియగానే, పిల్లల్ని పక్కింట్లో వదిలి తను పరుగెత్ కొచ్చింది. అమ్మా వాళ్ళను పిలిపించాలా, ఎంత సీరియ స్ ఇది. తనకేమో ఏమీ తెలియదు. డాక్టర్లూ ఏమీ చెప్పడం లేదు' విలవిలలాడిపోయింది పద్మజ.

• అప్పుడే రిగింది అది. ఏదో చిన్న శబ్దం. ఎవరైనా వస్తున్నారేమో ని వెను తిరిగి చూచింది. ఎవరూ లేరు. ఎవరికైనా తెలి స్తేకదా రావడానికి. శీనూను వదిలి తను ఒక్కక్షణమైనా పక్కకు కదిలితేకదా ఎవరికైనా ఫోను చేయడానికైనా శబ్దం కొంచెం ఎక్కువైంది. పద్మజకు భయం పట్టు ంది. ఇదేమిటి దేవుడా అని మళ్ళీ బృహదీశ్వరుణ్ణి తలుచుకుంది. వున్నట్టుండి పద్మజకు ఏదో అనుమానం వచ్చింది. ఈసారి చెవులు రిక్కించుకొని మరీ వినింది. అప్పుడు అర్థమైంది అది శీను గురకని. అప్పుడది గురకనిపించలేదు. ప్రభాత సమయంలో మ్రోగే గుడి గంటలా అనిపించింది. అది హాస్పిటల్ అని గానీ, శీను ముఖమంతా కట్లు వున్నాయనిగానీ, ఎవరైనా వస్తారేమోనన్న స్పృహ కూడా లేకుండా శీను ముఖమంతా ముద్దులతో నింపేసింది.

ఈ గురకనేగా తను ఇన్నాళ్ళూ అసహ్యించుకుంది. మరి ఇప్పుడాగురకే తనకింత ఆనందానిస్తోందేమిటి "థాంక్యూ గురకా, థాంక్యూ. ఇంకెప్పుడూ నిన్ను విసుక్కోనేం" అంటూ కళ్లనీళ్ళు తుడుచుకుంటూ డాక్టర్ని పిలవడానికి పరిగెత్తింది పద్మజ.

**- విరూరు రుక్మిణి (హైదరాబాద్)**

# పాపం సుబ్బారావు

సుబ్బారావు అలసటగా ఇంట్లోకి అడుగుపెట్టాడు. వాళ్ళావిడ ఎవరితోనో ఫోన్లో మా ్లాడుతోంది. గయ్యాళి అత్త నోరయినా క్షణంసేపు మూ డుతుందేమోకానీ, సుబ్బారావు ఇంట్లో ఫోను మాత్ర ఎప్పుడూ మ్రోగుతూనే వుంటుంది. లేకపోతే వాళ్ళావి యినా అవతలి వైపు మ్రోగిస్తుంటుంది. మధ్యలో ఏమ నా అడ్డం చెబితే సుబ్బారావుకి మ్రోగిపోతుంది. ఫోన్లో దో బాధకరంగా మాట్లాడుతోంది. ఆ చెవినుండి ఈ కి రిసీవర్ మార్చిందంటే ఖచ్చితంగా ఇంకో అరగంట డుతుంది ఫోన్ పెట్టటానికి. అంటే ఫోన్ మా ఆవిడే ఎ కో చేసి వుంటుంది అనుకుంటూ, పోయిన రి వచ్చిన ఫోన్ బిల్లు తలుచుకొని ముచ్చెమట ు పోసి, మూర్ఛవచ్చినంత పనయింది సుబ రావుకు. కానీ భార్యని ఏమీ అనలేని నిర్భాగ్యు ి, పాపం సుబ్బారావు.

"ఏమిటి గర్భవతి అయిందా" ఫోన్లో ఆ దోళనగా అడుగుతోంది భార్యామణి. ఉలిక పడ్డాడు సుబ్బారావు.

'నాకు వయసులో వున్న మరదలు కు ా లేదే. ఎవరు గర్భవతి అయివుంటారబ్బా!' ఆ ు కుంటూ తలగోక్కున్నాడు సుబ్బారావు.

"ఎప్పుడు తెలిసింది ఈ విషయం" కం గా రుగా అడుగుతోంది.

"నిన్ననే తెలిసిందా? ఇంతకీ దానికి కార ం ఎవరో తెలిసిందా?" ఏడుపుగొంతుతో అంది.

"అయ్యో తెలియలేదా" ఫోను పెట్టేసి ి ా రంగా కూర్చుంది. తన భార్యామణి ఇంత ెందరగా ఫోను పెట్టేసినందుకు ఎగిరి గెంతాలనిపించి ె సుబ్బారావుకు. ఆనందాన్ని అదుపులో వుంచుకొని లోచనలో పడ్డాడు. అవును ఇంతసేపు తన భార్యామణి గబాధపడిపోతూ మాట్లాడింది. 'ఎవరు గర్భవతి అ ువుంటారబ్బా?' ఏమీ అర్థంకాక మళ్ళీ బుర్ర గోక్కున్నా ు సుబ్బారావు.

సుబ్బారా ు భార్యకి పిన్నతల్లి కూతురుంది. దాని జుట్టుకత్తిరింపు, బొడ్డుకింద చీర, దాని వయ్యారాలు చూస్తుంటే ఒ ్ళు మండుతుంది సుబ్బారావుకు. సుందరమ్మ అన్న ేరును సౌందర్యగా మార్చుకుని సౌందర్యలా ఫోజులు కొడుతుంటుంది. రెండు, మూడుసార్లు



సుబ్బారావుకు ూడా సైటు కొట్టబోయింది. బహుశా ఆ సుందరమ్మే ఇప్పుడు ఎవరి వల్లోనో పడి గర్భవతి అయ్యుందని మనసులోనే అనుకుంటూ "ఊరుకో జయా! గుండెను దిటవు చేసుకో. కష్టాలు మనషులకు కాకపోతే మాను లకు వస్తాయా? అన్నింటికీ ధైర్యం తెచ్చుకోవాలి" వే ాంతధోరణిలో చెప్పాడు.

"అది కాదండీ! గర్భానికి కారకుడెవరో తెరియాలంటే ఇంకా రెండు వారాలు పడుతుంది" విచారంగా అంది.

"ఏమిటి" అర్థంకాక అయోమయంగా అడిగాడు.

"అతనెవరో మనకు ఇంకా రెండు వారాల వరకూ తెలియదు" "అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు" ఏమీ అర్థంకాక అడిగాడు.

"మరి మన టీవీ రిపేరు అయి వచ్చేది రెండు వారాల తరువాతే కదా" ముక్కు చీదుకుంటూ అంది.

"అంటే" బిక్కచచ్చిపోయి వున్నాడు సుబ్బారావు.

"అవునండీ రాత్రి టీవీలో ఎనిమిది గంటలకు వచ్చే 'ప్రేమిస్తే పిచ్చి కుదురుతుంది' అనే సీరియల్లో హీరోయిన్ గర్భవతి అయిందట" చెప్పింది. గతుక్కుమన్నాడు సుబ్బారావు. 'ఆ దిక్కుమాలిన సీరియల్ గురించా ఇంతసేపూ జరిగిన సంభాషణ. హతవిధీ! ఇన్నాళ్ళూ టీవీ వుంటే కరెంటుఖర్చు అనుకుంటే ఇప్పుడు టీవీ లేకపోతే అదనంగా ఫోన్ ఖర్చు' తలబాదుకున్నాడు సుబ్బారావు.

హీరోయిన్ సంక్రాంతి గొబ్బెమ్మను తయారుచేసి ముగ్గులో పెట్టడానికి ఒక వారం రోజులు సాగదీసిన, ఆ సీరియల్ గురించా తన భార్య ఇంతలా బాధపడేది. తన భార్యమీద వచ్చిన కోపమంతా జాలిరూపంలో మారిపోయింది. భార్య దగ్గరకు వెళ్ళి "ఊరుకో జయా బాధపడకు. నువ్వు అనుకున్నట్లు ఆ హీరోయిన్ను గర్భవతిని చేసినవాడు రెండువారాలు కాదు కదా, రెండు సంవత్సరాలైనా మనకు తెలియదు. అలా సాగుతూనే వుంటుంది ఆ సీరియల్. ఇది చూస్తే మనకు పిచ్చిపట్టకుండా వుంటే అంతే చాలు" అంటూ లోపలికి కదిలాడు పాపం సుబ్బారావు.

**- ఎస్.కె.నన్ని (శ్రీకాళహస్తి)**